క్లుప్తంగా

అభివృద్ధి పనులు ప్రారంభం



పెద్దఎల్కిచర్లలో పనులు ప్రారంభిస్తున్న రాజు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కావలి రాజు పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో సబ్ ప్లాన్ నిధులు రూ.19.5లక్షలు, ఉపాధిహామీ నిధులు రూ.4 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం, అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు రాజు వివరించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పూర్తిగా దారి మళ్లించిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ కాలనీల అభివృద్ధికి ఖర్చు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రజిత, నాయకులు అంజనేయులు, సలీం, యాదగిరి, భాస్కర్, వెంకట్‌రాములు, యాదయ్య, కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన తహసీల్దార్



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్ కృష్ణయ్య

చేవెళ్ల: మండల కేంద్రంలో జరుగుతున్న ఇంటర్ పరీక్షల కేంద్రాలను తహసీల్దార్ కృష్ణయ్య సందర్శించారు. శుక్రవారం ఉదయం ఆయన మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, చైతన్య జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం అక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించారు. పరీక్షలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం చేరవేయాలన్నారు. ఆయన వెంట ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

మార్కెట్ యార్డ్ గోదాంల పరిశీలన



గోదాంలను పరిశీలిస్తున్న మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు

మొయినాబాద్: మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ యార్డ్ గోదాంలను సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ పాలకవర్గం, అధికారులు శుక్రవారం పరిశీలించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, కార్యదర్శి సుజాత, పాలకవర్గ సభ్యులతో కలిసి గోదాంలను పరిశీలించి పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ యార్డు చుట్టూ ప్రహరీ నిర్మిస్తామన్నారు. మొయినాబాద్‌లోని మార్కెట్ యార్డ్‌లో మేకల అంగడిని ప్రారంభించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. వారి వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగయ్య, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రిని సన్మానించిన ఉపాధ్యాయులు



బట్టి విక్రమార్కను సన్మానిస్తున్న పోచయ్య, సైదులు

మొయినాబాద్ రూరల్: తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్‌లో రెండు ప్రధాన చట్టాలు ఆమోదం తెలిపిన నేపథ్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను ఎస్టీఎఫ్ సంఘం తరపున రాష్ట్ర అధ్యక్షుడు, ఎన్కెపల్లి పాఠశాల ఉపాధ్యాయులు యూ.పోచయ్య, కార్యదర్శి సైదులు బట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఆమోదించినందుకుగాను అభినందించారు.

పద్మశాలి మహాసభను జయప్రదం చేయండి

కడ్తాల్: నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ నెల 9న నిర్వహించనున్న అఖిల భారత పద్మశాలి సంఘం మహాసభను జయప్రదం చేయాలని సంఘం జిల్లా నాయకుడు పాలాది ఆంజనేయులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో సంఘం నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. పద్మశాలి కులస్తుల సమస్యలపై జరగనున్న సభకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో తరలి రావాలని సూచించారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే కాలె యాదయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం
- షాబాద్, మొయినాబాద్, శంకర్‌పల్లిలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

షాబాద్: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రూ. 5లక్షలతో సీసీ రోడ్డు పనులను సర్దార్‌నగర్, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్లు పీసరి సురేందర్‌రెడ్డి, పెంటయ్యగౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేలా సమష్టిగా ముందుకు సాగాలని కార్యకర్తలకు సూచించారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతిపేదోడికి సొంత ఇల్లు నిర్మించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి పాలన కొనసాగుతోందని చెప్పారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట..

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. షాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను 42 మంది లబ్ధిదారులకు సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం కోసం సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అన్వర్, డిప్యూటీ తహసీల్దార్ మధు, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీరాంరెడ్డి, నర్సింహులుగౌడ్, కొమరబండ దేవాలయ చైర్మన్ చేవెళ్ల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



షాబాద్: చెక్కులు పంపిణీ చేస్తున్న కాలె యాదయ్య, మధుసూదన్‌రెడ్డి, తదితరులు



మొయినాబాద్ రూరల్: వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న కాలె యాదయ్య, మధుసూదన్‌రెడ్డి

చేవెళ్ల: పేదింటి ఆడపడుచుల పెళ్లిలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తూ అండగా ఉంటుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.

మొయినాబాద్ రూరల్/మొయినాబాద్: నూతన మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డిలు పేర్కొన్నారు. మున్సిపాలిటీ కేంద్రంలోని అజీజ్‌నగర్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రంతో పాటు సెక్షన్ల వారీగా క్యాబిన్లను వారు ప్రారంభించారు. అకౌంటెంట్స్, టౌన్‌ప్లానింగ్, శానిటేషన్, ఇంజనీరింగ్, రెవెన్యూ, మెగ్నా సెక్షన్ క్యాబిన్లను ప్రారంభించి పరిశీలించారు. అనంతరం కార్యాలయంలోనే మున్సిపాలిటీలో డోర్ సిటీజన్‌కు సంబంధించిన ప్లాస్టిక్ బ్యాగ్‌లకు నో చెప్పండి, రోడ్డుపై చెత్త వేయొద్దని, చెత్త బుట్టలను ఉపయోగించాలని, చెత్త బుట్టల్లోని చెత్తను మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని తెలిపే వాల్‌పోస్టర్‌ను కమిషనర్ ఖాజామోహిజుద్దీన్, ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో సమస్యలపై ఫిర్యాదులు తీసుకునే కౌంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు జమీల్, పీఏసీఎస్ చైర్మన్లు చంద్రారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధే ముఖ్యమంత్రి లక్ష్యం..

దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అందులో భాగంగా మహిళల కోసం పెద్దపీట వేశారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డిలు పేర్కొన్నారు. మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మండల తహసీల్దార్ గౌతమ్‌కుమార్‌తో కలిసి 98 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులు 91, షాదీముబారక్ ఏడు మొత్తం కోటి రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంధ్య, మొయినాబాద్ సీఐ పవన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మోత్కుపల్లిలో సీసీ రోడ్డు పనులు..

మొయినాబాద్: మండల పరిధిలోని మోత్కుపల్లిలో రూ.5 కోట్ల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు చంద్రారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ దారెడ్డి కృష్ణారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మోత్కుపల్లి రాములు, ఎంపీడీఓ సంధ్య, పీఆర్‌డీఈ విజయ్‌కుమార్, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్, మల్లేష్, పాల్గొన్నారు.

శంకర్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. శంకర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండలం, మున్సిపాలిటీకి చెందిన 91మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీ ముబాకర్ చెక్కులు, 22మందికి సీఎం సహాయనిధి చెక్కులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతుందని, అర్హులందరూ తమ గ్రామంలోని అధికారులను అడిగి, వివరాలు తెలుసుకోవాలని అన్నారు. తహసీల్దార్ సురేందర్, ఎంపీడీఓ వెంకయ్య, మండల ప్రత్యేకాధికారి సురేశ్‌బాబు, మాజీ జెడ్పీటీసీ గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలి



చౌదరిగూడ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న సీపీఐ నాయకులు

కొందుర్గు: అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్దుల జంగయ్య డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లేడ్ చౌదరిగూడ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుద్దుల జంగయ్య మాట్లాడుతూ 2008లో సీపీఐ పెద్ద ఎత్తున పోరాటం చేస్తే చౌదరిగూడలోని ఏనెగుండు దగ్గర సర్వే నెంబర్ 142లో ఇండ్ల స్థలాల పంపిణీకి స్థలం గుర్తించారన్నారు. నేటికి వాటిని పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన వారందరికీ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వెంకటేశ్, నాయకులు కృష్ణ, చిన్నయ్య, షబ్బీర్, లక్ష్మమ్మ, లింగం పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

కేశంపేట: విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జెడ్పీటీసీ మాజీ సభ్యులు తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామంలోని వీబీపీ పబ్లిక్ పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని, పెద్దల పట్ల గౌరవంగా ఉండాలని ఆమె అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు.

బంగారు తెలంగాణ బీజేపీతోనే సాధ్యం

శంకర్‌పల్లి: బంగారు తెలంగాణ బీజేపీతోనే సాధ్యమని చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శంకర్‌పల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పలువురు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ వారికి కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో ప్రధానమంత్రి మోదీ ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బీజేపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, బీర్ల నర్సింహా, బయానంద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి

అంబేడ్కర్ అందరివాడు

కొందుర్గు: అంబేడ్కర్ ఏ ఒక్క కులానికో, మతానికో పరిమితం కాదని, అంబేడ్కర్ అందరివాడని కళాకారుడు గోపాల్ అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా కొందుర్గు మండల కేంద్రంలో అంబేడ్కర్ జాతర నిర్వహణ కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గోపాల్ మాట్లాడుతూ నాటి కాలంలో అంబేడ్కర్ ఎదుర్కొన్న కష్టాలు మరో సామాన్యుడు ఎదుర్కోకూడదనే ఉద్దేశ్యంతో దిశా నిర్దేశం చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని గుర్తు చేశారు. ఆ మహానుబావుడి జాతరను జరుపుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల దళిత ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బాకారంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మొయినాబాద్ రూరల్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కాలె శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బాకారం గ్రామంలో ఎన్ఆర్‌జీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధే ధ్యేయంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తున్నారన్నారు. గ్రామాల అభివృద్ధితో దేశాభివృద్ధి సాధ్యమని సూచించారు. యువత అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాకారం మాజీ ఉపసర్పంచ్ ఎలిగేపల్లి శ్రీనివాస్‌యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంది అనిల్‌ముదిరాజ్, నక్క మల్లేష్‌యాదవ్, తొండుపల్లి రాములు, బండి శేఖర్, మహేందర్, భుజంగం, నాగరాజు, మోహన్‌రెడ్డి, నర్సింహ్మా, శ్రీనివాస్, శేఖర్, సిద్ధేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న శ్రీకాంత్

ప్రైవేట్ ఆస్పత్రులు తీరు మార్చుకోవాలి

డిప్యూటీ డీఎంహెచ్ఓ నాగేంద్రబాబు



అల్ట్రాసౌండ్ పరికరాన్ని పరిశీలిస్తున్న నాగేంద్రబాబు

శంకర్‌పల్లి: ప్రైవేట్ ఆస్పత్రులు తీరు మార్చుకోవాలని చేవెళ్ల డిప్యూటీ డీఎంహెచ్ఓ నాగేంద్రబాబు హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని ఆస్పత్రులను ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ రికార్డులు, అల్ట్రాసౌండ్ సిస్టం వివరాలను ఆస్పత్రి యజమానులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డీఎంహెచ్ఓ ఆదేశాల మేరకు అన్ని ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేశామని, ఏ ఆసుపత్రిలోనూ రోగుల వివరాలు సరిగ్గా నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఆసుపత్రి ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, లేకపోతే కఠినచర్యలు ఎదుర్కోక తప్పదన్నారు. అదేవిధంగా ఆసుపత్రి, అల్ట్రాసౌండ్ పరికరాలకు ప్రతి 5సంవత్సరాలకు ఒకసారి రెన్యూవల్ చేసుకోవాలని, గర్భిణులకు సంబంధించి వచ్చిన వివరాలను రికార్డుల్లో పక్కాగా నమోదు చేయాలని సూచించారు. మళ్లీ వారం రోజుల్లో తనిఖీలకు వస్తానని, తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవన్నారు. ఈ తనిఖీల్లో శంకర్‌పల్లి సిబ్బంది సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం



అంతారం పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

షాబాద్: షాబాద్ మండల పరిధిలోని అంతారం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంఈవోగా వినయ్, హెచ్ఎంగా శివకుమార్, ఉపాధ్యాయులుగా మేఘన, జానకి, నీతుప్రియ, ఆనన్య, ప్రణతి, సిరి, చందు, ఆదిత్య, జశ్వంత్, మనోజ్‌కుమార్, సందీప్‌కుమార్ విధులు నిర్వహించి తమ అనుభవాలను తెలియజేశారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏఏపీసీ చైర్మన్ మమత, ఉపాధ్యాయురాలు లలిత, శ్రీలత, అంగన్‌వాడీ టీచర్లు ఇందిరా, చంద్రకళను పూలమాల వేసి, శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు.

టీఎన్జీవోస్ సంఘం ఉపాధ్యక్షురాలిగా అమృత

షాద్‌నగర్ రూరల్: టీఎన్జీవోస్ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలిగా అమృతను నియమించారు. బూర్గుల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సంఘం సమావేశంలో బూర్గుల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అమృతను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధానకార్యదర్శి విజయ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమృతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ..టీఎన్జీవోస్ సంఘంలో పని చేస్తున్న మహిళలను చైతన్యవంతులను చేయాలని, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం నూతనంగా నియామకమైన జిల్లా ఉపాధ్యక్షురాలు అమృతకు నియామక పత్రం అందజేశారు. ఆమెకు పూలమాల వేసి, శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టీఎన్జీవోస్ సభ్యులు రమాదేవి, శ్రీలత, వీణ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



అమృతకు నియామక పత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదు

మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్: బీఆర్ఎస్ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ ఇష్టానుసారంగా మాట్లాడడం సరి కాదని, అలా మాట్లాడాలంటే మాకు సంస్కారం అడ్డొస్తుందని మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుల మాటలు, చేష్టలు బాధ కలిగిస్తున్నాయన్నారు. 65 ఏళ్ల పాలనలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులను చేపడుతుంటే తాను ఏనాడు విమర్శించలేదన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులు ఎవరు చేసినా సంతోషిస్తానన్నారు. షాద్‌నగర్‌కు లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుద్వారా నీరందించాలనేది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన అని అన్నారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును నిర్మించేందుకు కేసీఆర్ హయాంలో నిధులు మంజూరు చేశారన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతోనే లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును చేపట్టలేకపోయామని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును పూర్తి చేస్తే సంతోషిస్తానన్నారు. ఈ సమావేశంలో నారాయణరెడ్డి, ఈటగణేష్, నరేందర్, నటరాజ్, మన్నెనారాయణయాదవ్, లక్ష్మణ్‌నాయక్, శ్రీధర్‌రెడ్డి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు దొంగలకు రిమాండ్

వివరాలు వెల్లడించిన సీఐ విజయ్‌కుమార్



వివరాలను వెల్లడిస్తున్న పట్టణ సీఐ విజయ్‌కుమార్

షాద్‌నగర్ రూరల్: తాళం వేసిన ఇళ్లే టార్గెట్‌గా చోరీలకు పాల్పడుతున్న నిందితులను శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. ఇందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం పట్టణ సీఐ విజయ్‌కుమార్ వెల్లడించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం, కటాని జిల్లాకు చెందిన ప్రదీప్‌సూర్యవంశీ, అమిత్ చౌహాన్ కొంత కాలం క్రితం షాద్‌నగర్‌కు వలస వచ్చారు. శ్రీనగర్‌కాలనీలో ఉంటూ పరిశ్రమలలో పని చేస్తున్నారు. మద్యానికి బానిసైన వీరు తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలు చేసి డబ్బు సంపాదించాలనుకున్నారు. ఈ క్రమంలో గతనెల 20న ప్రశాంత్‌నగర్‌కు చెందిన నర్సింలు ఇంట్లో చొరబడి తాళం ధ్వంసం చేసి బీరువాలోని 3 తులాల పుస్తెల తాడు, తులం చైన్, తులం ఉంగరాలు, నగదును దోచుకెళ్లారు. కేసు నమోదు చేసిన పోలీసులు సమీప ఇళ్లల్లోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలించి ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించారు. తమదైన శైలిలో విచారించగా దొంగిలించిన ఆభరణాలను అప్పగించారు. ఇవన్నీ బంగారం కాదని, వన్ గ్రామ్ గోల్డ్ అని తేలడంతో పోలీసులు అవాక్కయ్యారు. అయితే బంగారం పోయిందని ఫిర్యాదు చేసిన నర్సింలు.. పోయింది వన్ గ్రామ్ గోల్డేనని నర్సింలు ఒప్పుకొన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు ఛేదనలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులకు ఉన్నతాధికారుల నుంచి రివార్డులు ఇప్పిస్తామని సీఐ తెలిపారు.

ఎల్ఆర్ఎస్‌పై రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి



ఫోన్లో వివరాలు చెబుతున్న పంచాయతీ కార్యదర్శులు

కేశంపేట: రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌పై రాయితీ ఇస్తుందని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్‌పై మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీఓ సమావేశం నిర్వహించి మాట్లాడారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఫోన్ ద్వారా సమాచారం అందించాలని తెలిపారు. మండల వ్యాప్తంగా 10,200ల మంది ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారని ఆయన వివరించారు. వీటిలో అత్యధికంగా మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామం నుంచి 5,055 మంది దరఖాస్తు చేసుకున్నారని గుర్తు చేశారు. ఈ దరఖాస్తుల సమాచారాన్ని మండలంలోని 15 మంది పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఫోన్ ద్వారా సమాచారం అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కిష్టయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మహిళా దినోత్సవ వేడుకల్లో శిల్పారెడ్డి, కావ్య

చేవెళ్ల: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని బీజేపీ మహిళా జిల్లా కార్యదర్శి గొండ్ల కావ్యక్రిష్ణగౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో నగరంలోని పార్టీ కార్యాలయంలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి అధ్యక్షతన జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళాశక్తి అభివృద్ధి చెందాలన్నారు. ఉద్యోగ, ఉపాధి, రాజకీయం తదితర అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. దీనికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మహిళాసాధికారతకు కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు రమాదేవితోపాటు మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

షాబాద్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీడీవో అపర్ణ అన్నారు. హైతాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వెల్స్‌పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మహిళలు తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెల్స్‌పన్ ఫ్లోరింగ్ హెచ్ఆర్‌హెడ్ సుధీర్‌కుమార్, సీఎస్ఆర్ హెడ్ సురేఖ, ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, ఎస్ఆర్‌పీ శారద, డాక్టర్ మల్లికోసింగరాజు, హెచ్ఎం వసంత, ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య పాల్గొన్నారు.